క్లుప్తంగా

ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం పెంచాలి



ఊట్కూరు: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలని ఇంటర్ మీడియేట్ జిల్లా విద్యాధికారి సుదర్శన్ రావు కోరారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిష్టర్‌లను పరిశీలించారు. గత ఏడాది కంటే ఈ విద్యా సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సత్యనారాయణ, బసయ్య, మంజునాథ్, కల్పన, అశోక్, చరిత తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి విగ్రహం వితరణ



నర్వ: శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని కుర్వ యాదవులు ప్రతిష్ఠించే దుర్గమాత విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ నాయకులు దండు వితరణ అందించారు. ఈ మేరకు.. నిర్వాహకులు విగ్రహం కోసం అభ్యర్థించగా రూ. 21వేల నగదును నిర్వాహకులకు శుక్రవారం అందించారు. వారు మాట్లాడుతూ.. శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిదిరోజుల పాటు నిర్వహించేందుకు సహకారం అందించిన దండు అయ్యన్నను శాలువాతో సన్మానించి అభినందించారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



మాగనూర్: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈఓ మురళీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని అడవిసత్యవరం, పుంజనూర్, అమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఆయన విద్యార్థులకు చదివినది అర్థం చేసుకునేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల హాజరును ప్రతిరోజూ పది గంటలకల్లా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్పీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటపొలాల పరిశీలన



మరికల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి పంటలకు తీవ్ర నష్టం రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఆగ్రో సేవా ఆఫీసర్ విష్ణువర్ధన్‌రెడ్డి, సంధ్యగోల్డ్ సీడ్ సెల్స్ ఆఫీసర్ రుత్విక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పత్తి సాగుచేసిన రైతు రాజు పొలాన్ని వారు పరిశీలించారు. ఈ సీడ్‌తో ఒక్కొక్క పత్తి చెట్టుకు 50నుంచి 80వరకు పత్తి కాయలు ఉన్నాయని సూచించారు. వర్షాలు కురిసే సమయంలో పొలంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే పంటకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చాన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరన్న, ఆంజనేయులు, చెన్నప్ప, విజయ్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మద్దూరు: తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ధరణి ఆపరేటర్లకు ఏడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని ధరణి ఆపరేటర్లు శుక్రవారం తహసీల్దార్ మహేష్‌గౌడ్‌కు, కొత్తపల్లి తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు

ఆత్మకూర్: రెవెన్యూ సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, నిత్యం అందుబాటులో ఉంటూ కార్యాలయానికి వచ్చే వారికి న్యాయం చేయాలని తహసీల్దార్ చాంద్ పాష అన్నారు. శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ చాంద్‌పాష సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. అనంతరం తహసీల్దార్‌ను సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో డీటీ ప్రసాద్, ఆర్ఐ ఆసీఫ్, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్రప్రసాద్, జూనియర్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, రాము, మహిమూద్, నారాయణ, పరశురాం, సంపత్, నయ్యూం, హరీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



పర్యాటకంగా అభివృద్ధి చెందాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట: జిల్లా పర్యాటకపరంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో జిల్లా టూరిజం అధికారి రషీద్ అధ్యక్షతన ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు.. పర్యాటక రంగ ప్రాధాన్యత దీని ద్వారా జరిగే ఆర్థిక అభివృద్ధిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు తమ ప్రాంతాల్లో చారిత్రక ప్రదేశాలను గుర్తించి వాటి విస్తరణకు కావాల్సినటువంటి సూచనలు అందించేందుకు కృషి చేయాలన్నారు. చారిత్రక ప్రదేశాల ద్వారా భవిష్యత్ తరాలకు ఆ ప్రాంతం గొప్పతనం, అభివృద్ధికి ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వసంత, క్లబ్ కో- ఆర్డినేటర్ ఎండీ షఫీక్ అహ్మద్, అధ్యాపకులు శ్రీనివాస్, అధ్యాపకులు రంగారెడ్డి, నారాయణగౌడ్, ఎండీ జానీ, ఎ. భాస్కర్‌రెడ్డి, పీఓలు కృష్ణారెడ్డి, నిర్మల, జి. సంగీత, వలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



పేటలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాములు



మద్దూర్‌లో అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ జెడ్పీస్కూల్ విద్యార్థులకు రూరల్ పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సామాజిక అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ రాములు మాట్లాడుతూ.. పాఠశాలకు వచ్చే సమయంలో అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, ర్యాగింగ్ గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా ఎలాంటి వేధింపులకు గురిచేసిన డయల్ 100, టోల్ ఫ్రీ నంబర్‌కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయిని నిర్మూలిద్దామని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం విజయ, హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి, ఆనంద్, మల్లికార్జున్, కృష్ణ, టీచర్లు మధుసూదన్ రావు, భానుప్రకాష్, నర్సింహ, నిర్మల పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలు, ఇవ్‌టీజింగ్ తదితర అంశాలపై షీటీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు శుక్రవారం అవగాహన కల్పించారు. మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

నేటిధర్నాను జయప్రదం చేయండి



నారాయణపేట: రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని ఈ నెల 28న జరిగే కలెక్టరేట్ ధర్నా విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు.. కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, కనీస వేతనం రూ.26వేలకు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పుంజనూర్ ఆంజనేయులు, జోషి పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

మరికల్: మండలంలోని పెద్దచింతకుంటలో మొదటిసారి నిర్వహిస్తున్న దేవి నవరాత్రుల ఉత్సవాలకు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌కు శుక్రవారం గ్రామస్తులు కరపత్రం అందజేసి ఆహ్వానించారు. దేవినవరాత్రుల ఉత్సవాలను జయప్రదం చేసేందుకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



దామరగిద్దలో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం ఆశన్న

దామరగిద్ద: గెలుపే లక్ష్యంగా క్రీడల్లో రాణించాలని హెచ్ఎం ఆశన్న అన్నారు. శుక్రవారం మండలంలోని క్యాతన్‌పల్లిలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో విఠలపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బహుమతి గెలుపొందడంపై వారిని అభినందించారు. గెలుపు ఓటములను సమానంగా భావించాలని గెలిచిని ఓడిన లక్ష్య సాధనకు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పీఈటీ వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని కున్సి పాఠశాలలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభమయ్యాయి. అయితే ముందుగా కున్సి పాఠశాల నుంచి గత సంవత్సరం జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో సబ్ జూనియర్స్‌లో పాల్గొని మూడోస్థానం గెలుపొందినందుకు ఉపాధ్యాయులు విద్యార్థిని తనుజను, పీడీ సౌమ్యను సన్మానించారు. అనంతరం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహించగా అందులో 156మంది పోటీలకు ఎంపికైనట్లు డీవైఎస్ఓ వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో దీప, రాంచందర్, బి. గోపాలం, గ్రామ నాయకులు నర్సప్ప, అన్వర్, రాకేష్, శ్రీవాణి, అలీ, రాఘవేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాలో..

ర్యాలీలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

మరికల్: మండలంలో రాజకీయ పార్టీల ర్యాలీలు, ధర్నాలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు ఉండాలని ఎస్ఐ మురళి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి ఆదేశాలు లేకుండా రాజకీయ పార్టీల నాయకులు కానీ, పెళ్లిలకు డీజేలు, ఊరేగింపులు నిర్వహించే సమయంలో తప్పకుండా డీఎస్పీ అనుమతి ఉండాలని తెలిపారు. లేనిచో కేసులు నమోదుచేసే అవకాశం ఉందన్నారు.

కరపత్రాల విడుదల

ధన్వాడ: సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలను శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సింధుజా చేతుల మీదుగా విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించే సమాచార హక్కు చట్టం 2005 అవగాహనకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు సంధ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు

ఊట్కూరు: మండలంలోని పగిడిమారి అంగన్‌వాడీలో శుక్రవారం పోషణ్ అభియాన్ మహోత్సవంలో భాగంగా ఘనంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ మేరకు.. చిన్నారులకు అన్నప్రాసం కార్యక్రమం చేపట్టారు. సీడీపీఓ వెంకటమ్మ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు అదనపు ఆహారంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది విజయ్ కుమార్, ఏఎస్ఎం సుజాత, సూపర్‌వైజర్ గీత, అంజలి, విజయలక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రోడ్డు మరమ్మతు చేపట్టాలి

మాగనూర్: మండలంలోని వర్కూర్ ప్రధాన బీటీ రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని గ్రామ యువకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. మాగనూర్ నుంచి వర్కూర్ మీదుగా నేరడగం వరకు ఉన్న బీటీరోడ్డు గుంతలమయంగా మారిందన్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతుకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఈఓలకు సన్మానం



పేటలో ఎంఈఓను సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు



మద్దూరులో సన్మానిస్తున్న భాషోపాధ్యాయుల సంఘం నాయకులు



నర్వ ఎమ్మార్సీలో ఎంఈఓను సన్మానిస్తున్న సిబ్బంది

సాక్షి, నెట్‌వర్క్: నారాయణపేట మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన బాలాజీని శుక్రవారం పీఆర్టీయూ నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక ఎమ్మార్సీలో ఆయనను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే దిశగా కృషి చేద్దామన్నారు. డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, ఏపీఓ సుధాకర్, సీఆర్పీ ఆరీఫ్ అహ్మద్, సి. వెంకటయ్య, ఖలీల్, రఘువీర్, మొగ్లన్ జనార్దన్, మహేష్ పాల్గొన్నారు.

■ నర్వ మండల ఎఫ్ఏసీ ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణను శుక్రవారం ఎమ్మార్సీలో సిబ్బంది శాలువాతో సన్మానించారు. అనంతరం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ మాట్లాడుతూ.. సిబ్బంది సహకారంతో ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, విద్యార్థులకు సంపూర్ణమైన విద్యావికాసానికి తోడ్పాటు నందిస్తానన్నారు.

■ మద్దూరు మండల విద్యాధికారిగా పెదిరిపాడ్ జీహెచ్ఎం బాలకిష్టప్ప బాధ్యతలు తీసుకోవడంతో శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు స్థానిక ఎమ్మార్సీలో సన్మానించారు. వీరి నియామకంలో మండలంలో విద్యా వ్యవస్థ మెరుగుపడాలని, విద్యార్థులకు మేలు జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మహ్మద్ అలీ, అశోక్, శ్రీను, భరత్, కన్నప్ప, ఎల్లప్ప, ప్రవీణ్, ఉపాధ్యాయుల సంఘం నాయకులు యశ్వంత్, సుధాకర్, రేణుక, సుదర్శన్, అనంతయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

■ కృష్ణామండల ఎంఈఓగా ఎండీ నిజామోద్దీన్ నియామకం కావడంతో మండలంలోని మండల బీఎస్పీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ మేరకు.. బీఎస్పీ జిల్లా కో-శాధికారి బస్వరాజు ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మల్లికార్జున్, కృష్ణయ్య, రవి, అనిల్, దేవేందర్ పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి



మక్తల్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ధన్వాడలోచిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: ఊట్కూర్‌లోని స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం మండలంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక మేన్ బజార్‌లో ఆయన చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఏర్పుల మనోహర్, రాములు, ఏర్పుల దివాకర్, గోరెంట్ల ఆనంద్‌కుమార్, రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

■ మక్తల్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురష్కరించుకుని శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. పలువురు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ, మేనేజర్ ఖాదర్‌కాన్, లక్ష్మి, విష్ణు, అమర్, శివ పాల్గొన్నారు.

■ ధన్వాడలోని స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని భక్తమార్కండేయస్వామి ఆలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ మేరకు.. ఆ సంఘం అధ్యక్షుడు కెంచె బాలారాజు మాట్లాడారు.. సమాజ సేవతోపాటు స్వాతంత్ర్య సమరయోధుడని, రాజకీయ నేతగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రతిఒక్కరూ ఆయన సేవలను స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, శివాజీ, వెంకట్రాములు, గండిబాల్‌రాజు, కెంచె నరేందర్, వెంకట్రాములు, రంగయ్య, బోగంబాలప్ప, వెంకటేష్, భాస్కర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

■ విగ్రహ ఏర్పాటుకు వినతి

మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం ఏర్పాటుకోసం స్థలం కేటాయించాలని కోరుతూ.. శుక్రవారం తహసీల్దార్ సింధుజా, ఎంపీడీఓ సాయిప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు.

గ్యాస్ సిలిండర్ల మంజూరు పత్రాల పంపిణీ

ఊట్కూరు: మండలంలోని పగిడిమారిలో శుక్రవారం మహాలక్ష్మి సిలిండర్ ప్రొసీడింగ్‌లను లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ బసవరాజు చేతుల మీదుగా అందించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బడుగుబలహీన వర్గాల వారికి ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టడం సంతోషకరమన్నారు. మహిళలు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, 20యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర పథకాలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో డీలర్ జయంతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు హలీం, బాలయ్య, వెంకటప్ప, నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.



మంజూరు పత్రాల పంపిణీ చేస్తున్న నాయకులు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మరికల్‌లో పరిసరాలను శుభ్రం చేస్తున్న సిబ్బంది



మాగనూర్‌లో..

మరికల్: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ కొండన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వచ్ఛత హీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. అధికారులు గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రం చేయించారు. అనంతరం ఎంపీడీఓ కొండన్న మాట్లాడుతూ.. దోమల బెడద నుంచి కాపాడుకునేందుకు గ్రామస్తులు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అంటువ్యాధుల భారిన పడకుండా నీటిని వేడి చేసుకొని తాగాలన్నారు. కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, రాములు, శేఖర్, శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి, మల్లేష్, సత్యం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని ఎంపీడీఓ రహ్మతుద్దీన్, డాక్టర్ వినోద్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సఫాయిమిత్రులకు హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తు ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న కార్మికుల ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ధన్వాడ: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ఎంపీడీఓ సాయి ప్రకాష్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు హెల్త్‌సబ్ సెంటర్ల చుట్టూ పక్కల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

మొక్కజొన్న సాగుపై దృష్టిసారించాలి



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు

మరికల్: యాసంగిలో మొక్కజొన్న సాగుపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు డాక్టర్ నగేష్‌కుమార్, డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన మొక్కజొన్న పంటల సాగుపై రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. పంట మార్పిడితో దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు. నీటి వనరులు ఉన్న రైతులు యాసంగిలో మొక్కజొన్న పంటవేసి లాభాలు పొందాలన్నారు. అలాగే డ్రోన్‌తో పంటలపై పిచికారి చేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త సమీర్‌కుమార్, ఏఓ దినకర్, ఏఈఓ పరుశురాం రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మక్తల్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అనిల్‌గౌడ్ నగరేశ్వరయ్య, జాకీర్, హుస్సేన్, నర్సింహారెడ్డి, రత్న, స్పందనను శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రాజుల ఆశిరెడ్డి, అంబాదాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఆడెం శ్రీనివాసులు, జైపాల్‌రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.



మహాగర్జనకు తరలిన విద్యార్థులు



నారాయణపేట నుంచి గర్జనకు తరలి వెళ్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: హైదరాబాద్‌లో జరుగుతున్న విద్యార్థి మహాగర్జనకు జిల్లా నుంచి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తరలి వెళ్లారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి నరహరి జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభించి మాట్లాడారు.. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించే మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పవన్, నాయకులు నరేష్, భాను, శ్రీకాంత్, వినోద్, సచిన్, శ్రీను, శ్రీశైలం, తిరుపతి, నవీన్, అనిల్ పాల్గొన్నారు.

నర్వ: విద్యారంగ సమస్యలపై ఈ నెల 27, 28, 30 మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో నిర్వహించే మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.. పెండింగ్‌లో రూ.8245 కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విద్యార్థుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. అద్దెభవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లు, మన ఊరు-మన బడికి ఎంపికైన బడులను వెంటనే నిర్మాణాలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, కార్యదర్శి కుర్మన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్. రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083
నారాయణపేట జి. వెంకటేష్ గౌడ్ - 96666 52077
మక్తల్ మహేష్ - 83099 46853
కోస్గి కె. రమేష్ - 99486 98552

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

యాడ్స్ మేనేజర్
9951602829
జావిద్ : 90109 62007